St 1 Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 351 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 21 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 351 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 21 December 2025 PAGES : 8 PRICE : 3/-

# జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 20)

ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అది తాత్కాలికమే అవుతుందని, అందులో ప్రజలు భాగస్వాములైతేనే అది శాశ్వతమవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన తాళ్లపాలెంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్‌పై నివేదిక ఇవ్వాలని గతంలో ప్రధాని కోరారని, ఆయన కోరిక మేరకు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలోనే అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. "అందరి ఆరోగ్యం కోసం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి. యూజ్ రికవరీ, రీయూజ్ విధానంతో ముందుకెళ్లాలి. వాడిన ప్లాస్టిక్ ఇస్తే డబ్బు ఇచ్చేలా చూస్తున్నాం. వ్యర్థాలను వనరుగా, ఆస్తిగా మారుస్తున్నాం. ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులు ఇస్తున్నాం. వచ్చే ఏడాది జూన్ నాటికి ఏపీని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మారుస్తాం. ఇప్పటికే సచివాలయంలో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు చేపట్టాం. గత ప్రభుత్వం వదిలిన 86 లక్షల టన్నుల చెత్తను తొలగించాం. రీసైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. జనవరి 26 నాటికి ఏ రోడ్డుపైనా చెత్త కనిపించకూడదు. ప్రస్తుతం 26 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. అవసరమైతే 100 రథాలు ఏర్పాటు చేసి పొడిచెత్త సేకరిస్తాం"

"మీరు ఇచ్చిన పొడిచెత్తకు డబ్బు కూడా ఇస్తాం. ఇంట్లో చెత్త ఊడ్చి రోడ్డుపై వేయడం మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి. రోడ్లు కూడా మనవే. అర్బన్ ప్రాంతాల్లో డోర్ టూ డోర్ చెత్త సేకరిస్తారు. ఇంట్లో చెత్తను మీరే కంపోస్ట్‌గా తయారు చేసుకోవచ్చు. పట్టణాల్లో 5 లక్షల ఇళ్లలో, గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారు చేయాలనేది లక్ష్యం. వీలున్న ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# వారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు: పవన్ కల్యాణ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 20)

బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు ఎప్పుడూ తన గుండెల్లో ఉంటారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 జిల్లాల పరిధిలో రూ. 7,910 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 1.20 కోట్ల మంది దాహార్తి తీర్చాలన్నది లక్ష్యమన్నారు. ఎక్కువ తీర ప్రాంతాలు కలిపేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు చెప్పారు. 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు. "ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల -మిగతా 2లో

# ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ..

## పరిష్కరిస్తానని మంత్రి లోకేశ్ హామీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 20)

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 79వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో మెడికల్ అన్ ఫిట్ అయిన 170 మంది ఉద్యోగుల పిల్లలకు తగిన ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని బాధితులు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్య కారణాలతో మెడికల్ అన్ ఫిట్ అయితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 2015లో ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. వైకాపా హయాంలో ఆ సర్క్యులర్ ను అమలు చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోయామని మంత్రి దృష్టికి తెచ్చారు.

6 వేలకు పైగా ఓటర్లు కలిగిన అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం కొండూరు పంచాయతీని విభజించాలని గ్రామస్థులు నారా లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులమనే కక్షతో వైకాపా హయాంలో అప్పటి ఎమ్మెల్యే ప్రోద్బలంతో తమపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఆవులదట్ల గ్రామానికి చెందిన గొల్ల బ్రహ్మానందం విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా పెదరావిపాడులో తమ రెండున్నర ఎకరాల భూమిని వైకాపాకు చెందిన బి.నాగిరెడ్డి, బి.శివరామిరెడ్డి ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని ముండ్లమూరు మండలం నాయుడుపాలెంకు చెందిన ఎమ్.శారదాంబ, ఎమ్.సునీత కోరారు. ఆయా అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాదీ బాధ్యత సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 20)

అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. అక్కడి గురుకుల పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి వివిధ అంశాలపై చర్చించారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు తనది బాధ్యత అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో శనివారం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా దీన్ని చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబు తాళ్లపాలెంలో పారిశుద్ధ్య -మిగతా 2లో

# జగన్ విద్యావ్యవస్థను సైతం దోపిడీ చేశారు మంత్రి సంధ్యారాణి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, డిసెంబర్ 20)

'ముస్తాబు' కార్యక్రమం రాష్ట్రమంతటా ఆచరణలోకి రావడం శుభపరిణామమని మంత్రి సంధ్యారాణి అన్నారు. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉన్నతంగా తీర్చిదద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. పిల్లల్లో వ్యక్తిగత పరిశుభ్రత, పర్యవేక్షణ ప్రధాన అజెండాగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. దీని అమలు.. సీఎం చంద్రబాబు ముందు చూపు, లోకేశ్ పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాల బాగుకు వినూత్న కార్యక్రమాలు ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. రంగుల పిచ్చితో 'నాడు-నేడు' అంటూ వైకాపా హయాంలో జగన్ విద్యావ్యవస్థను సైతం దోపిడీ చేశారని మండిపడ్డారు. ఆయన ఇప్పటికైనా కళ్లు తెరిచి చూస్తే నిజమైన 'నాడు-నేడు' ఏంటో అర్థమవుతుందని చెప్పారు. ప్రభుత్వ, ఎయిడెడ్ , ప్రైవేటు, గురుకులాలు, వసతి గృహాలు, కళాశాలలు, అంగన్వాడీల్లో ముస్తాబు కార్యక్రమం అమలవుతోందని మంత్రి వివరించారు.

# రెడ్ బుక్‌లో మూడు పేజీలే అయ్యాయి

## పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 20)

'ఎంత మంచి సినిమా అయినా అందులో చిన్న విలన్ ఉంటాడు. మనకూ ఓ విలన్ ఉన్నాడు. ఆయనొస్తే అరెస్టు చేస్తారట. మన నాయకుడిని జైలులో వేసి ఏం చేయ గలిగారు.. ఇప్పుడు ఆయన బెదిరింపులకు మనం భయ పడాలా..? ఆయన కంటే ముందు ఇలాగే మాట్లాడిన వారి పరిస్థితి ఇప్పుడేమైందో గుర్తుతెచ్చుకోండి' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజమహేంద్రవరంలో పట్టణ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ మధ్య వారు ఎగిరెగిరి వస్తున్నారు. రప్పారప్పా అంటున్నారు. మేం రెండు రప్పాలిస్తాం. రెడ్ బుక్‌లో మూడు పేజీలే అయ్యాయి. ఇంకా చాలా ఉన్నాయి. ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు బాగా తెలుసు' అంటూ హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదన్నారు.

**సొంతపార్టీలోనే పోరాడాను..** 'జగన్‌తో ఎంత పోరాడానో పార్టీలో సంస్కరణలు తీసుకురావడానికి సొంతవారితోనూ అంతే పోరాడా. మారిన కాలానికి అనుగుణంగా మార్పులు తీసుకొస్తున్నాం. ఈ రోజుకు కూడా చంద్రబాబునాయుడితో పోరాడతా. కానీ ఆయన ఒక్కసారి నిర్ణయం తీసుకుంటే తలవంచి దాన్ని అమలుచేసే వ్యక్తిని నేను' అని లోకేశ్ పేర్కొన్నారు.

**కార్యకర్తలు కాదు.. కుటుంబ సభ్యులు మీరు..** 'తెదేపా కార్యకర్తలంతా కుటుంబ సభ్యులే. అంజిరెడ్డి తాత, మంజుల, తోట చంద్రయ్యలే నాకు స్ఫూర్తి. ఫ్యాక్షన్ దాడిలో మృతి చెందిన చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చాం. రాష్ట్రానికి చంద్రబాబే బ్రాండ్. కుప్పం, హిందూపురం నియోజకవర్గాలు తెదేపాకు కంచుకోట. ఇప్పుడు మంగళగిరి, రాజమహేంద్రవరం కంచుకోటగా చరిత్ర తిరగరాయాలి. మంగళగిరి నియోజకవర్గంతో పోటీ పడతామన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సవాల్‌ను స్వీకరిస్తున్నా. కష్టకాలంలో ఆదిరెడ్డి కుటుంబం మాకు అండగా నిలిచింది. మేం కూడా వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం. . వచ్చే 15 ఏళ్ల వరకు కూటమి కలిసికట్టుగానే పోటీచేస్తుంది' అని స్పష్టం చేశారు. అనంతరం పార్టీలో బాగాపనిచేసిన కార్యకర్తలకు ధ్రువపత్రాలిచ్చారు. అందరితోను ఫోటోలు దిగి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో జోనల్ కో ఆర్డినేటర్ సుజయ్‌కృష్ణరంగారావు, నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, నియోజకవర్గ పరిశీలకులు వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మీ చాప్టర్ క్లోజ్... జగన్ రెడ్డి ఇంకా భ్రమలోనే బతుకుతున్నారు: మంత్రి సవిత

- పీపీపీపై జగన్‌ది ద్వంద్వ వైఖరని మంత్రి సవిత విమర్శ
- ఢిల్లీలో ఎంపీల మద్దతు, ఇక్కడ గల్లీ రాజకీయాలని ఎద్దేవా
- కోడి కత్తి, గులకరాయి డ్రామాల్లాగే సంతకాల డ్రామా అని ఫైర్
- మెడికల్ కాలేజీలను పీపీపీలోనే పూర్తి చేస్తామని స్పష్టీకరణ
- అభివృద్ధికి అడ్డుపడితే రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోతారని హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 20)

మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇంకా పాత భ్రమల్లోనే బతుకుతున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు 'డైవర్షన్' రాజకీయాలకు తెరలేపుతున్నారని -మిగతా 2లో

## హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేద్దాం



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 20)

బ్రాహ్మణసమాజం హిందూ ధర్మ పరిరక్షణకు 21వ తేదీ ఆదివారం వినుకొండ ఎన్ఎస్పి గ్రౌండ్స్ నందు జరగనున్న హిందూసమ్మేళన సభను జయప్రదం చేయాలని వినుకొండ బ్రాహ్మణ పెద్దలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పివి సురేష్ బాబు, గాలి రమణలు మాట్లాడుతూ హిందూఐక్యత సాధించాలంటే 'గడప లోపలే కులం గడప దాటితే హిందువుల' మనే నినాదాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. మన దేశం విశ్వగురు స్థాయి తిరిగి పొందాలంటే హైందవ సంస్కృతి, హిందూ ధర్మ పరిరక్షణ అవసరమని, అందుకు హిందూ ఐక్యత ముఖ్యమని, హిందూ సమ్మేళన సభ ఆవశ్యకతను భాగవతుల రవికుమార్, ఎడవల్లి శ్రీనివాసశర్మ, గాలి శ్రీనివాసరావు లు వివరించారు. ఈ కార్యక్రమంలో పీవీ సురేష్ బాబు, గాలి రమణ, ఎడవల్లి శ్రీనివాస శర్మ, గాలి శ్రీనివాసరావు, భాగవతుల రవికుమార్‌లతో పాటు గోగులపాటి మాధవరావు, వేలమూరు శేష సాయి, దేవల పల్లి చంద్రశేఖర్, అప్పరాజు నాగేశ్వరరావు, రఘు మాస్టర్, బొగ్గరం బుచ్చిరాజు, వెలమకన్ని చంద్రశేఖర శర్మ, మంత్రిరాజు సత్యనారాయణ, పోలూరి నాగేశ్వరరావు, తేజ, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## వారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు: పవన్ కల్యాణ్

వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు. ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడు. వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాలి" అని పవన్ కల్యాణ్ మండిపడ్డారు.

## మీ చాప్టర్ క్లోజ్... జగన్ రెడ్డి ఇంకా భ్రమలోనే బతుకుతున్నారు: మంత్రి సవిత

రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీల విషయంలో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంపై వైసీపీది ద్వంద్వ వైఖరని, వారి ఎంపీలు ఢిల్లీలో మద్దతుగా సంతకాలు పెట్టి, ఇక్కడ గల్లీలో జగన్ డ్రామాలు ఆడుతున్నారని ఆమె ఆరోపించారు. శనివారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు.

గతంలో కోడికత్తి, గులకరాయి డ్రామాలతో ప్రజలను మోసం చేసిన జగన్, ఇప్పుడు 'కోటి సంతకాలు' అంటూ కొత్త నాటకం మొదలుపెట్టారని సవిత ఎద్దేవా చేశారు. "ప్రజలు మీ నాటకాలను గ్రహించి, మిమ్మల్ని రాజకీయాల నుంచి డైవర్షన్ చేసి ఇంటికి పంపారు. చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మేం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం" అని ఆమె అన్నారు. 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్, వాటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఖర్చు చేసింది సున్నా అని విమర్శించారు. కేంద్రం ఇచ్చిన రూ.1,550 కోట్ల నిధులతోనే పనులు మొదలుపెట్టి మధ్యలో వదిలేశారని, దీనిపై త్వరలోనే ఆరోగ్య శాఖ మంత్రి పూర్తి లెక్కలతో వాస్తవాలు బయటపెడతారని తెలిపారు. పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీలను పూర్తి చేయాలని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని సవిత స్పష్టం చేశారు. "ప్రజలకు మంచి జరుగుతుంటే దానిపై కూడా విషం చిమ్మడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం. పీపీపీ విధానం ఇతర రాష్ట్రాల్లో ఎలా విజయవంతమైందో మీకు తెలిసినా, కేవలం రాజకీయ లబ్ధి కోసమే విమర్శలు చేస్తున్నారు" అని మండిపడ్డారు.

రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడం, ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాసి అప్పులు పుట్టకుండా చేయడం వంటి చర్యలతో జగన్ 'ఆంధ్రప్రదేశ్ ద్రోహి'గా మారుతున్నారని ఆమె హెచ్చరించారు. "మీ సొంత తల్లి, చెల్లి కూడా మిమ్మల్ని నమ్మని పరిస్థితి ఉందంటే మీ వ్యక్తిత్వం ఏంటో ప్రజలు అర్థం చేసుకున్నారు" అని వ్యాఖ్యానించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి సవిత వివరించారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు, మంత్రి లోకేశ్ విదేశీ పర్యటనలతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకొస్తున్నారని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. "మీరు ప్రజావేదికను కూల్చి, పోలవరాన్ని పాడుబెట్టి, టిడ్కో ఇళ్లను గాలికి వదిలేశారు. కానీ మేము వాటిని పూర్తి చేసి ప్రజలకు అందిస్తున్నాం. ప్రజల సొమ్ముతో మొదలుపెట్టిన ఏ ప్రాజెక్టునైనా పూర్తి చేయాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం" అని అన్నారు.

"ముప్పై ఏళ్లు నేనే సీఎం అని విర్రవీగిన మీకు, ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదంటే మీ పార్టీ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోండి. మీ చాప్టర్ క్లోజ్ అయిపోయింది. ఇప్పటికైనా భ్రమల నుంచి బయటకు వచ్చి, అభివృద్ధికి సలహాలు ఇవ్వండి. మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో పూర్తి చేసి తీరుతాం. పేదలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చడమే మా లక్ష్యం" అని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాదీ బాధ్యత: సీఎం చంద్రబాబు

కార్మికులతో కలిసి కాలినడకన వెళ్లి గ్రామంలో స్వచ్ఛత పనులను పరిశీలించారు. అంతకు ముందు తాళ్లపాలెం వచ్చిన చంద్రబాబుకు తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు స్వాగతం పలికారు.

## ప్రజలు ఆశీర్వదించండి చంద్రన్న మార్కాపురం జిల్లాలో అభివృద్ధి చేసి చూపిస్తాం







### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 20)

చంద్రన్న మార్కాపురం జిల్లా ఏర్పాటు ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా ప్రకటించడం పట్ల ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో పట్టణంలోని 21వ బ్లాక్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి దోచుకుందని విమర్శించారు. రాష్ట్రం దివాలా తీయడం తప్ప పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. అన్ని రంగాల్లో వెనుకబడిన మార్కాపురం డివిజన్ ను తమ ప్రభుత్వం ప్రత్యేక జిల్లాగా ప్రకటించడం అదృష్టంగా భావిస్తున్నాను. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నెల్ కోసం పాదయాత్ర ద్వారా సాధించాన్నారు. ఐదేళ్ల వైకాపాలనలో వెలుగొండ ప్రాజెక్టును నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. ప్రాజెక్టును పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి పచ్చి మోసం చేశారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నల్ రాకపోతే ఈ ప్రాంతం ఎండమావిగా మారుతుందని అలుపెరగని పోరాటం చేసి ఆనాటి ప్రభుత్వం ద్వారా సాధించానన్నారు. జిల్లా ఏర్పాటు ద్వారా మార్కాపురం జిల్లా సస్యశ్యామలం కానుందిఅన్నారు. నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేస్తున్నన్నారు. ఈ ప్రాంతం వెనుకబడిందని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుంది అన్నారు. ఇందిరమ్మ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఒకప్పుడు లక్ష యాభై వేలు పలికిన ఇందిరమ్మ ఇల్లు నేడు రూ.10 లక్షలు పలుకుతుందని, ఆ కాలనీ అభివృద్ధికి పెద్దపీట వేస్తామన్నారు. పేదల కోసం అహర్నిశలు శ్రమించే తనను ఆశీర్వదించాలని కోరారు. ఆస్తులు కూడా పెట్టుకోవడం కోసం రాజకీయాల్లోకి రాలేదని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు మాత్రమే తాను రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని రంగాల్లో చంద్రన్న మార్కాపురం జిల్లా అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లా ఏర్పాటు ద్వారానే ఈరోజు భూములకు విపరీతమైన ధరలు వచ్చాయన్నారు, ఇది కూటమి ప్రభుత్వం వల్ల సాధ్యమైంది కాదా అని ప్రశ్నించారు. పేదల జీవితాలకు వెలుగు నింపడమే తమ ధ్యేయమని, ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తామన్నారు. నాణ్యమైన వైద్యం పేదలకు అందించాలన్న సంకల్పంతో జిల్లా వైద్యశాలను తీసుకురావడం జరిగిందన్నారు. పేదల కోసం తపించే తనకు పేదల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా ఏర్పాటు ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు రావడం జరుగుతుందని ప్రజా పాలన కూడా మీ ముందుకు వస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా నిలవాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి పూల వర్షంతో మహిళలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరా నగర్ గ్రామంలో ఘనంగా హిందూ సమ్మేళనం





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 20)

ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు జరుపుతున్నారు. అందులో భాగంగా కవలకుంట్ల ఉప మండలం పరిధిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి యందు హిందూ సమ్మేళనం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం జిల్లా సామాజిక సమరసత ప్రముఖ బాలరంగయ్య ఆధ్వర్యంలో జరిగినది. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఆర్ఎస్ఎస్ అనంతపురం విభాగ్ ప్రముఖ్ ఎం బాల రామకృష్ణ మాట్లాడుతూ నేడు దేశంలో కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైపోతుందని విలువలు దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ విలువలను, మానవతా విలువలను, హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. వ్యక్తి నిర్మాణం ఆర్ఎస్ఎస్ వల్లనే సాధ్యమవుతుందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ లేకుంటే సమాజం అంధకారం అవుతుంది అని తెలిపారు . ఒక వ్యక్తి సమాజంలోనూ, కుటుంబంలోనూ,అన్ని రంగాల్లోనూ గౌరవింపబడ వలెనన్న, మరియు అభివృద్ధి చెందాలన్నను అది ఆర్ఎస్ఎస్ శిక్షణ వలనే సాధ్యమవుతుందని తెలిపారు. వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారిని పరాంకుశం భక్తవత్సల గారు మరియు శ్రీ మద్దిమాను గురప్ప స్వామి ఆలయ ప్రధాన పూజారి వేణు స్వామి గార్లు ఉన్నతమైనటువంటి హిందుత్వ విలువలను, ప్రజలు జీవించవలసినటువంటి సక్రమమైన విధానాన్ని, సమాజంలో ఆర్ఎస్ఎస్ యొక్క ప్రాధాన్యత, మొదలగు అంశాలను తమ ప్రసంగం ద్వారా ప్రజలకు బోధించారు. ఈ యొక్క కార్యక్రమానికి విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు కల్లూరు విజయ భాస్కర్‌రెడ్డి అధ్యక్షత వహించగా వేణు స్వామి, ఖాతా లక్ష్మీదేవి, పరాంకుశం భక్తవత్సల వేదిక పైన ఆసీనులయ్యారు. ఈ యొక్క కార్యక్రమాన్ని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్వేల్ అసెంబ్లీ ఇన్చార్జి ఉట్టి శ్రీనివాసులు , బిజెపి జిల్లా నాయకులు కల్లూరు విజయభాస్కర్‌రెడ్డి, విహెచ్‌పి మండల కార్యదర్శి ఉండేల శ్రీనివాసులురెడ్డి, పోరుమామిళ్ల ఖండా సహకార్యవాహ కొండా సుమంత్‌రెడ్డి, ఇందిరా నగర్ బిజెపి యువ నాయకులు, తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 గ్రామాలకు చెందినటువంటి హిందూ సోదరులు సుమారు 600 మంది హాజరయ్యారు. సభ అత్యంత వైభవంగా జరిగినందుకు పోలీసు వారికి, పత్రిక విలేకరులకు ఆలయ నిర్వాహకులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కాపురం జిల్లా చేయడం అభినందనీయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 20)

మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయమని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మార్కాపురంను జిల్లాగా ప్రకటించడం పట్ల మండలంలోని తలమల్ల గ్రామపంచాయతీలో మండల టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు ఇచ్చిన మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. దీంతో వెనుకబడ్డ మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ముల్లా ఖుద్దూస్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాదలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఏలూరి సొసైటీ ప్రెసిడెంట్ ఉలవ గోపి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్‌భాష, మండల తెలుగు యువత అద్యక్షులు పోపూరి నరేష్‌బాబు, తలమల్ల వెంకట్రావు, సోమయ్య, రాజు, తానికొండ వెంకట్రావు, మండలం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాన్ని ఛేదించిన అయినవోలు ఎస్ఐ కృష్ణారావు

### వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్

### చొరవతో బాధితునికి నగదు అప్పగింత

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 20)



సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి బాధితుడు పోగొట్టుకున్న నగదును కేవలం పది రోజుల్లోనే రికవరీ చేసి, పోలీసుల సమర్థతను చాటుకున్నారు అయినవోలు ఎస్ఐ కృష్ణారావు. నూజెండ్ల మండలం దాట్లవారిపాలెం గ్రామానికి చెందిన ఓగిపోయిన గోపి అనే వ్యక్తి గేదెల కొనుగోలు నిమిత్తం ఒక ప్రైవేట్ బ్యాంకులో లోన్ తీసుకోగా, ఆ మొత్తం అతని ఖాతాలో జమ అయింది. అయితే, నగదు తీసుకోవడానికి బ్యాంకుకు వెళ్లిన గోపికి, తన అకౌంట్‌లో డబ్బులు లేవని, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు యూపీఐ ద్వారా ఆ సొమ్మును కాజేసినట్లు తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. బాధితుడు ఈ విషయాన్ని వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి బాధితుడిని వెంటబెట్టుకొని అయినవోలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ కృష్ణారావు సానుకూలంగా స్పందించి ఈ సైబర్ నేరాన్ని సవాలుగా తీసుకున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు చేపట్టిన ఎస్ఐ కేవలం పది రోజుల్లోనే నేరాన్ని ఛేదించి బాధితుడి నగదును రికవరీ చేశారు. శనివారం పోలీసు స్టేషన్‌లో బాధితుడు గోపికి ఆ నగదును అందజేశారు. సకాలంలో స్పందించి తనకు న్యాయం చేసిన ఎస్ఐ కృష్ణారావుకు, సహకరించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళి యాదవ్‌కు బాధితుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు లేదా ఓటీపీలు ఎవరికీ షేర్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈపెనగండ్ల యోగేశ్వరరావు, తలార్లపల్లి తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిపూడి యేసురత్నం, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## నాయకులు, కార్యకర్తలతో కందుల విగ్నేష్ మాటా...మంతి

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 20)

మండలంలోని బుడ్డపల్లి గ్రామం, గానుగపెంట గ్రామాల్లో గ్రామ నాయకులు, కార్యకర్తలతో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి మాటా....మంతి నిర్వహించారు. విదేశాల నుంచి వచ్చిన యువ నేత ప్రతి నిత్యం ఏదో ఒక గ్రామంలో నాయకులు, (తరువాయి 4లో...)

# గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతే లక్ష్యం

### రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి







(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 20)

గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదని, ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండల కేంద్రంలో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.50 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను, సైడు కాలువలను ప్రారంభించారు. అలాగే రూ.15 లక్షలతో ఎస్‌సి కాలనీలో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, సైడు కాలువలకు శంఖుస్థాపన చేసారు. అనంతరం ఎస్‌సి కాలనీలో ఇంటింటికి వెళ్లి స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కమ్యూనిటి హాల్లో స్థానిక ప్రజల సమక్షంలో సెమి క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ ను కట్ చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని, ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకే ప్రతీ నెలా 3వ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి నెలా ఒక ముఖ్యమైన అంశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. వాతావరణం కల్పించే అవకాశాలు అన్న అంశంతో ఈ నెల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. మంచి గాలి, చక్కని ఆహారం మనకు అందాలంటే పర్యావరణ పరిరక్షణతోపాటు, పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్లాస్టిక్, ఇతర రసాయన పదార్థాల కారణంగా పరిసరాలు విషపూరితంగా మారుతున్నాయని, ప్రస్తుత, భవిష్యత్తు తరాల కోసం వీటిని నివారించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశుభ్రత, ఆరోగ్యం ద్వారానే స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఇంటి నుండి వేరు చేసిన తడి చెత్త, పొడి చెత్తను పంచాయతీ సిబ్బంది సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి సంపద సృష్టించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములై స్వర్ణాంధ్ర ప్రదేశ్ కలలను సాకారం చేయాలని మంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్దే లక్ష్యంతో పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సమక్షంలో ప్రజలకు అవగాహన కల్పించే స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని, ముస్తాబు అనే మూడు కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ప్రతి రోజు ఇంటి నిర్వహణలో భాగంగా వచ్చే ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వంటివి ఎక్కడపడితే అక్కడ పడేయడం వలన అవి భూమిలో, వాటర్‌లో కలవడం వలన వాటర్ కలుషితమై ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉన్నందున, అలాగే ఈ విషయాన్ని ప్రజలు తేలిగ్గా తీసుకోవడం జరుగుచున్నందున ఈ విషయం పై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈ నెల ఈ అంశాన్ని థీమ్‌గా తీసుకుని ఈ రోజు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ ను నిషేధించడం జరిగిందని, ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వలన చాలా చాలా అనర్ధాలు ఉన్నాయని, వాటిని తగ్గించుకోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు దాని నుంచి సంపద ఎలా సృష్టించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సర్కులర్ ఎకానమిక్ అనే పాలసీని ప్రవేశ పెట్టారన్నారు. వీటి పై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుచున్నదన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటిని శుభ్రంగా ఉంచుకుంటే వీధి శుభ్రంగా ఉంటుంది, వీధి శుభ్రంగా ఉంటే గ్రామం శుభ్రంగా ఉంటుంది, గ్రామం శుభ్రంగా ఉంటే మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం శుభ్రంగా ఉంటాయని, ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమ ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఈ నెల 21 నుండి ప్రారంభించు కోవడం జరుగుతుందని, ప్రజలందరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి తల్లి కూడా తమ పిల్లలకు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలన్నారు. ఈ రోజు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యంగా నేటి నుంచి 'ముస్తాబు' కార్యక్రమం ప్రారంభం జిల్లా వ్యాప్తంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు (తరువాయి 4లో...)

# విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం

### జిల్లాలో నేటి నుంచి ముస్తాబు కార్యక్రమం ప్రారంభం

### రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 20)

విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యంగా ప్రకాశం జిల్లాలో నేటి నుంచి 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించిన్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం శనివారం కొండపి నియోజకవర్గం, పొన్నలూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ శ్రీ పి రాజాబాబు తో కలసి 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంను వివరించారు. మంత్రి స్వామి మాట్లాడుతూ పిల్లలలో వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్తాబు కార్యక్రమాన్ని అన్నీ పాఠశాలల్లో, వసతి గృహాలలో అమలు చేయాలని సూచించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే శనివారం జిల్లా వ్యాప్తంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో 'ముస్తాబు' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలల ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతమైన అలవాట్లను అలవర్చుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రతి తరగతి గది మరియు వసతి గృహంలో అద్దం, దువ్వెన, టవల్, సబ్బు, నెయిల్ కట్టర్, హ్యాండ్ వాష్ వంటి వస్తువులతో కూడిన 'ముస్తాబు కార్నర్'ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే విద్యార్థులు ప్రతిరోజూ శుభ్రమైన యూనిఫాం ధరించడం, గోళ్లు కత్తిరించుకోవడం, తల దువ్వుకోవడం వంటివి అలవాటు చేసుకునేలా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి పాటశాల, వసతి గృహంలో చేతులు కడుక్కునే విధానం, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పోస్టర్లు మరియు చార్టులను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అలాగే పరిశుభ్రతను చక్కగా పాటించే విద్యార్థులను గుర్తించి వారికి 'ముస్తాబు స్టార్' బిరుదుతో పాటు ప్రతి వారం, నెలవారీ ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుంది. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వసతి గృహాలకు అవార్డులు అందజేసయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకోవాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. తొలుత జిల్లా విద్యా శాఖాధికారి శ్రీమతి రేణుక, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, విద్యార్థుల అలవాట్లు, పరిశుభ్రత పై మాట్లాడుతూ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం జల సురక్ష మాసం లో భాగంగా పాఠశాల ఆవరణలో గల వాటర్ ట్యాంక్ ను సందర్శించి వాటర్ ట్యాంక్ క్లీనింగ్ వివరాలను పరిశీలించి సంబంధిత అధికారుల నుండి వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కళావతి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# ముఖ్యమంత్రి నుంచి ప్రశంసలు

### జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 20)

నిషేధిత భూముల జాబితా నుంచి బాపట్ల జిల్లాలోని పట్టా భూములను అత్యధికంగా తొలగించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి ప్రశంసలు అందుకున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. నిషేధిత భూముల జాబితా, చుక్కల భూముల జాబితా నుంచి భూములను తొలగించడం పై జిల్లాస్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. అధికారుల సమష్టి కృషితోనే బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, సీఎం నుంచి అందుకున్న ప్రశంసలు రెవెన్యూ అధికారులకే చెందుతాయని కలెక్టర్ చెప్పారు. అందరూ కలిసి పనిచేయడంతోనే భూ సమస్యలు పరిష్కారానికి మార్గం ఏర్పడుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులంతా కలిసి పనిచేయడం సంతోషదాయకం అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలను (తరువాయి 4లో...)

## గ్రీన్ బెల్ట్ పనులను పరిశీలించిన మున్సిపల్ ఎంఈ ఐసయ్య







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 20)

రామ్ నగర్‌లో శుక్రవారం చేపట్టిన అక్రమ కట్టడాల కూల్చివేత తర్వాత పనులను మున్సిపల్ ఇంజనీర్ ఐసయ్య శనివారం పరిశీలించి గ్రీన్ బెల్ట్‌లో జరగవలసిన పనులను వెంటనే స్టార్ట్ చేయాలని కాంట్రాక్టర్ కు తెలియజేశారు. అలాగే ఇప్పటి వరకు గ్రీన్ బెల్ట్‌లో జరిగిన పనులను మున్సిపల్ ఇంజనీర్ పరిశీలించారు. తగు సూచనలు చేశారు. ఆయన వెంట 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, కాంట్రాక్టర్ పాలపర్తి లక్ష్మీనారాయణ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణంలో అవకాశాలు అనే అంశం పై అవగాహన







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 20)

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శనివారం స్వచ్ఛంద్రా - స్వర్ణాంధ్ర లో భాగంగా పర్యావరణంలో అవకాశాలు అనే అంశం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి. సుజాత గారు మాట్లాడుతూ పర్యావరణం మనకు కేవలం జీవనాధారాన్ని మాత్రమే కాకుండా, అపారమైన ఆర్థిక మరియు సామాజిక అవకాశాలను అందిస్తుందని, పర్యావరణ పరిరక్షణతో పాటు మనం మన పరిసర పర్యావరణాన్ని ఉపయోగించుకుని పొందగలిగే ముఖ్యమైన అవకాశాల గురించి వివరించారు. ప్రధానంగా హరిత ఉద్యోగాలు (గ్రీన్ జాబ్స్), పునరుత్పాదక శక్తి (రె నేబుల్ ఎనర్జీ), సుస్థిర వ్యవసాయం (సుస్టైనబుల్ అగ్రికల్చర్), వ్యర్థాల నిర్వహణ (వేస్ట్ మేనేజ్మెంట్), పర్యావరణ పర్యాటకం (ఎకో టూరిజం), గ్రీన్ బిజినెస్, స్టార్టప్స్ మొదలైన అంశాల్లో గల అవకాశాలను సమగ్రంగా వివరించి, ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆంగ్ల అధ్యాపకులు వి.ఎస్. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకోవడం వల్ల మనకు స్వచ్ఛమైన గాలి, నీరు మాత్రమే కాకుండా, బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించుకునే అవకాశం కూడా ఉంటుందని, సాంకేతికతను పర్యావరణంతో జోడించడం ద్వారా మనం అద్భుతమైన వృద్ధిని సాధించవచ్చని తెలిపారు. మన కళాశాలను, పరిసర ప్రాంతాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు విద్యార్థులు తమ సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని సహకార సొసైటీ సభ్యుడు అత్తంటి కోటేశ్వరరావు మృతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 20)

గుర్తు తెలియని వాహనం ఢీ కొని కండ్లుగుంట సహకార సొసైటీ సభ్యుడు అత్తంటి కోటేశ్వరరావు మృతి చెందారు. ఈ నెల 17వ తేదీన సాయంత్రం నాగులుప్పలపాడు ఆక్రిడ్జ్ స్కూల్ వద్ద గుర్తు తెలియని ఓ ట్రాక్టర్ వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగిన వెంటనే ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అయితే అప్పటికే కోటేశ్వరరావు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం










## నాయకులు, కార్యకర్తలతో కందుల విఘ్నేష్ మాటా...మంతి



కార్యకర్తలతో మమేకం అవుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి నాయకుడు, కార్యకర్తను మరువలేనన్నారు.

## ముఖ్యమంత్రి నుంచి ప్రశంసలు

అధికారులు పరిగణలోకి తీసుకుని బాగా పనిచేయాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించాలని ఇప్పటి వరకు జిల్లాలో 1,527 అర్జీలు నమోదయ్యాయన్నారు. సెప్టెంబర్ నెల నుంచి 597 అర్జీలు పరిష్కారమయ్యాయన్నారు. మిగిలిన 930 అర్జీలు పెండింగ్ లో ఉండగా ఈరోజు 42అర్జీలపై రెవెన్యూ దస్త్రాల పరిశీలన, విచారణ చేపట్టారు. నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించడం, హక్కుదారులకి భూమి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ముఖ్యమన్నారు. అలాగే చుక్కల భూమి జాబితాలో నుంచి చుక్కలను తొలగించడం, జాబితా నుంచి పట్టా భూములను తొలగించి హక్కుదారులకు కేటాయించడం ప్రాధాన్యమన్నారు. రెవిన్యూలో భూ సమస్యలు పరిష్కరించడం చాలా ముఖ్యమన్నారు. వాటిని పరిష్కరించేలా కృషి చేయడం జీవితంలో విజయానికి సంకేతం అన్నారు. ప్రజలతో చక్కగా మెలగాలన్నారు. భూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ దస్త్రాలు, అడంగులు తదితరమైనవి పక్కాగా విచారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, జిల్లా సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి అల్తాఫ్, కలెక్టరేట్ విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, వెబ్ ల్యాండ్ ఈడీఎం కుమార్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతే లక్ష్యం

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాటశాలల్లో, వసతి గృహాల్లో చదువుకునే ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతమైన అలవాట్లను అలవర్చుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజలచే స్వర్ణ ఆంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తొలుత ఈ నెల 21న నిర్వహించనున్న పల్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి కళావతి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు ఆర్టీసి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి







(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 20)



శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా శనివారం పొదిలి ఆర్టీసీ డిపోకు నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి చేరుకున్నారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జి కృష్ణారావు, రీజనల్ మేనేజర్ జి సత్యనారాయణ, పొదిలి డిపో మేనేజర్ శంకర్రావులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ముందుగా డిపోలో బస్ లను పరిశీలించి, స్త్రీ శక్తి పథకం అమలు జరుగుతున్న తీరు తెన్నులు గురించి ప్రయాణికులతో మాట్లాడి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి డిపో ఆవరణలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంద్ర కార్యక్రమంలో భాగంగా రీజనల్ మేనేజర్ జి సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు జరుగుతున్నందున బస్‌ల కొరతను గుర్తించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళామని, ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు నాయుడు త్వరలో కొత్త బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంద్ర కార్యక్రమం అధినేతల పిలుపునిచ్చి, శానిటరీ మెటీరియల్ పంపిణీ చేసినంత మాత్రాన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నెరవేరదని, సిబ్బంది, ప్రయాణికులు, పౌరులు, తమంతట తాము, స్వచ్ఛందంగా, నిబద్ధతతో, పనిచేస్తేనే అనుకున్న లక్ష్యం నెరవేరి విజయవంతం అవుతుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణీకులకు సేవలు అందించడంలో మంచి పేరు ఉన్నదని, సిబ్బంది నిబద్ధత,అంకిత భావంతో పని చేసి, మెరుగైన సౌకర్యాలు అందించి మన సంస్థకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. సురేష్‌రెడ్డి చేతుల మీదుగా పొదిలి డిపోలో పనిచేస్తున్న శానిటరీ, గ్యారేజీ కార్మికులకు శానిటరీ మెటీరియల్‌తో పాటు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రయాణికులు సులభంగా టికెట్లు బుక్ చేసుకోనడానికి మన మిత్ర - వాట్సప్ గవర్నెన్స్ యాప్‌ను, కొరియర్, పార్శిల్ సర్వీస్‌తో లాజిస్టిక్ డోర్ డెలివరీ సౌకర్యాన్ని సురేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జి సత్యనారాయణ, పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర్రావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు పాల్గొన్నారు. పొదిలి డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు ముల్లా షరీఫ్, మజ్దూర్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, అధికారులు, పొదిలి మండల బీజేపీ అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష, నూతక్కి నాగేశ్వరరావు, భాష, పందిటి మురళి, నరసింహారెడ్డి, కొనకనమిట్ల మండల బిజేపీ అధ్యక్షులు సురేష్ బాబు, మాజీ అధ్యక్షులు కిలారి శ్రీవాసులు, కల్లం సుబ్బారెడ్డి, తదితర నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం

### స్ఫూర్తికి సమాధి కడుతున్న మోడీ ప్రభుత్వం

### చట్టంగా ఉన్నదాన్ని, స్కీమ్‌గా మార్చి

### క్రమేపి కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 20)




మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పీక నొక్కుతూ మోడీ ప్రభుత్వం తేస్తున్న విబి జీరామ్‌జి బిల్లును వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చీమకుర్తి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని జాతిపిత మహాత్మా గాంధీ పేరు మార్చి పేదల హక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల ప్రభుత్వం మీద భారాలు మోపుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో పెట్టిన విబిజీ రాంజీ బిల్లును వెనుక కు తీసుకొవాలని డిమాండ్ చేశారు. వలసల నివారణ,పేదరిక నిర్మూలన గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు, శాశ్వత ఆస్తులు మెరుగుపరచడం లాంటి ఉన్నత లక్ష్యాలతో 2005లో ఉపాధి హామీ చట్టం తెచ్చారు నాడు పార్లమెంట్లో వామ పక్షాలు బలంగా ఉండి %ఖూూ% ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చట్టానికి పురుడు పోశారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ పనులు పెద్ద ఆసరాగా ఉన్నాయని, సంక్షోభంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాలంటే ప్రజలకు కొనుగోలు శక్తి పెరగాలని అందుకు ఈ చట్టాన్ని విస్తృత పరచి బడ్జెట్లో ఏడాదికి 2.5 లక్షల కోట్లు కేటాయించాలని కోరుతూ ఆర్థికవేత్తలు చెబుతున్న మోడీ ప్రభుత్వం పట్టించుకో పోగా చట్టాన్ని తారుమారు చేస్తున్నారని దీన్ని ప్రజలంతా కూడా వ్యతిరేకత వ్యక్తం చెయాలి అన్నారు .రానున్న కాలంలో ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక,రైతు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున ఐక్య పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. సి ఐ టి యు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటు కార్మికుల చట్టాలు మార్చి 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని అలాగే వ్యవసాయం కార్పోరేట్ వ్యవసాయంగా మారుస్తూ రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా చేస్తున్నారు ,ఇంకోవైపు కూలీలకు అండగా ఉండే ఉపాధి హామీ చట్టాన్ని మార్పులు చేస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పొత్తూరి సురేష్, పి ఓబుల్ రెడ్డి, ఇ నాగయ్య, టి శ్రీను, ఎం ఆంజనేయులు, కే వెంకటేశ్వర్లు, ఎం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర- స్వచ్ఛ వినుకొండ లక్ష్యంగా ముందుకు సాగుదాం

### పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం
### వైసిపి అసమర్ధ పాలనతో పేరుకుపోయిన 85 లక్షల టన్నుల చెత్త
### చెత్త పన్ను వసూలు చేసి చెత్త ప్రభుత్వంగా చరిత్రకెక్కిన వైసిపి
### శావల్యాపురం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్రలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 20)**

పరిసరాల పరిశుభ్రతవనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించుకోవచ్చని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు తెలిపారు. వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమానికి చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్రలో భాగంగా వినుకొండ పరిసరాలను పరిశుభ్రం చేయించి స్వచ్ఛ వినుకొండకు తీర్చిదిద్దుటమే లక్ష్యమని, ఎందుకు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత అంటే ప్రభుత్వం లేదా పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత అనే ఆలోచనను ప్రజలు పక్కనపెట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారనే భావన పెంపొందించుకోవాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్రకు బాటలు వేస్తున్నారని, ప్రజలందరూ సహకరించి ఆరోగ్య అంధ్రను సాధించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వ అసమర్థత పాలనతో రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల టన్నుల చెత్త పేరుకు పోయిందని, చెత్త పన్ను వసూలు చేసి చెత్తను



తొలగించకుండా చెత్త ప్రభుత్వంగా చరిత్రకు ఎక్కిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రంలో పేరుకుపోయిన లక్షల టన్నుల చెత్తను తొలగిస్తూ ఇప్పటికీ 90 శాతం పూర్తి చేసిందన్నారు. ప్రజారోగ్యం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్రను సాధించుకు ప్రజలందరూ భాగ్యస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 11.75 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి అక్క





చెల్లెమ్మల ఆత్మగౌరవాన్ని పరిరక్షించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని తెలిపారు. నాడు జగన్మోహన్ రెడ్డి పచ్చని చెట్లను నరికే సంస్కృతి తెస్తే నేడు సీఎం చంద్రబాబు నాయుడు పర్యావరణాన్ని కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మొక్కలను నాటేందుకు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను ఒక ఉద్యమ స్ఫూర్తిగా తీసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. చెత్త సేకరణ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### పల్స్ పోలియోను విజయవంతం చేయండి
### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

ఈ నెల 21 ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. పుట్టిన శిశువు నుండి ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించుకుందామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐదేళ్ల లోపు చిన్నారులను పోలియో కేంద్రాల వద్దకు తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఎఱుకు రోడ్డును సందర్శించిన చీఫ్ విప్ జివి మంత్రి లోకేష్ ట్విట్‌కు స్పందన



### వారంలో సమస్య పరిష్కారానికి చర్యలు

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 20)**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఎక్స్ లో చేసిన ట్విట్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్పందించారు. వినుకొండ పట్టణం ఆశా థియేటర్ పక్కన ప్రాంత ప్రజలు గత రెండు రోజుల క్రితం తమ వీధిలో రోడ్డు 6 అడుగులు ఉందని, దానిలో నాలుగడుగుల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయని, రెండు అడుగులు రోడ్డులో రాకపోకలు ఇబ్బందిగా ఉందని, వృద్దులు నడవలేక కింద పడుతున్నారని మా వీధి సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ మంత్రి లోకేష్ కు ట్విట్ చేశారు. ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు గారిని అభ్యర్థిస్తూ ట్వీట్ చేశారు. లోకేష్ బాబు ట్విట్ కు స్పందించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు శనివారం ఇరుకు రోడ్డును సందర్శించారు. ఆ ప్రాంత మహిళలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను మరోచోటికి మార్చాలని మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల్ నిర్మాణం చేపట్టి వారం రోజుల్లో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్లు మారుస్తామని అధికారం తెలిపారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, ట్రాన్స్ఫార్మర్ల దిమ్మెల నిర్మాణానికి 2.06 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందని, వారం రోజుల్లో సమస్య పరిష్కారం జరుగుతుందని చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ప్రజలకు హామీ ఇచ్చారు. సమస్యపై స్పందించిన మంత్రి లోకేష్ బాబుకు, మా ప్రాంతానికి వచ్చి రోడ్డు సందర్శించి సమస్య పరిష్కారానికి అధికారులను ఆదేశించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# మానవ విలువలతో జీవించడమే నిజమైన క్రిస్మస్ సందేశం
# డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్



### స్నేహహస్తం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు
### 600 మందికి రగ్గుల పంపిణీ
### 15 ఏళ్లుగా సుధీర్ బాబు సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 20)**

కనిగిరి పట్టణంలో స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో కనిగిరి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ, మనిషి మానవ విలువలతో జీవిస్తూ మానవ ధర్మాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు చలికాలంలో ఉపయోగపడేలా 600 మందికి రగ్గులు పంపిణీ చేయడం అత్యంత అభినందనీయమైన సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డి. సుధీర్ బాబు తన తల్లిదండ్రులు డి. మోహన్ రావు, కృపమ్మల జ్ఞాపకార్థంగా గత 15 సంవత్సరాలుగా కనిగిరి మరియు పరిసర ప్రాంతాల్లో నిరుపేదలకు నిరంతర సేవలు అందిస్తుండటం సమాజానికి ఆదర్శమని అన్నారు. రక్తదానం, గర్భిణీ స్త్రీలకు రక్త సహాయం, ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు ప్రతి సోమవారం ఉచిత భోజనం, గిరిజన ప్రాంతాల్లో ఆహార పంపిణీ వంటి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి. సాగర్ మాట్లాడుతూ, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేయడం తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారికి కనువిప్పు కలిగించే విషయమని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల్లో మూగజీవుల కోసం నీటి వసతులు ఏర్పాటు చేయడం, ప్రమాదాల్లో శాశ్వతంగా దివ్యాంగులైన వారికి వైద్య, ఆర్థిక సహాయం అందించడం నిజంగా గర్వకారణమన్నారు. సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ పెరుగు మురళీకృష్ణ మాట్లాడుతూ, కరోనా సమయంలో స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపట్టిన సేవలు అమూల్యమని, సుధీర్ బాబు సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎస్సై శ్రీరామ్, స్నేహహస్తం సభ్యులు వెంకట రమణ, బేబీ రాజ్, కిషోర్ బాబు, కాసిం పీరా, అక్బర్ వలి, భాస్కర్, రహంతుల్లా, జాకబ్, గౌస్, వెంకటేశ్వర్లు, మిక్కీ, ఇమామ్ హుస్సేన్, లక్ష్మణ ఆచారి, షాహిద్, స్వర్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజన్ 2047 స్వర్ణాంధ్ర సాధన





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 20)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజన్ 2047 – స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న సాసా కార్యక్రమం ఉలవపాడు గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు డివిజనల్ అభివృద్ధి అధికారి డి రాంబాబు మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాల సాధనకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఇంటి స్థాయిలోనే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి క్లాప్ మిత్రాలకు అందించాలని తెలియచేసారు. అలాగే ఉలవపాడు గ్రామ పంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని డివిజనల్ పంచాయతీ అధికారితో కలిసి పరిశీలించారు. గ్రామ సచివాలయ సిబ్బంది ప్రస్తుతం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును ఉలవపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారితో కలిసి పరిశీలించారు.

## కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో ర్యాలీ





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 20)**

కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో ర్యాలీ శనివారం నిర్వహించారు. ఆదివారం కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 25 బూతులు, 1 మొబైల్ రెండు రూట్స్, సూపర్వైజర్లు మొత్తం 3350 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వెయ్యాలని కరేడు వైద్యాధికారి డాక్టర్ ఏ అనిల్ కుమార్ చెప్పారు. రైల్వే స్టేషన్, బస్టాండ్‌లో కూడా పోలియో చుక్కలు వేస్తారని, పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని వివరించారు. ఎటువంటి అపోహలకు వెళ్లకుండా కచ్చితంగా పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని వైద్య అధికారి సూచించారు.

## సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్







**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, డిసెంబర్ 20)**

మద్దిపాడు గ్రామంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసు క్రీస్తు మార్గం అనుసరణీయమని అన్నారు. అందరికీ ఏసుప్రభు ప్రేమను పంచి పెట్టారని, అదే మాదిరిగా బేధాభిప్రాయాలు లేకుండా సమానత్వంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు , మండల పార్టీ సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), దాసరి రమేష్, దుర్గ భవాని, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారికి విశేష పూజలు

### స్వామివారిని దర్శించుకున్న పలువురు భక్తులు




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 20)

బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశచార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజామునుండే స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో పంచామృత అభిషేకం, సింధూరం అర్చనతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు, స్వామివారి అభిషేకంలో నాగేంద్ర నాథ్ రెడ్డి సతీమణి ఉమామహేశ్వరి, శ్రీనివాసులు సతీమణి రాజేశ్వరి, లక్ష్మీనారాయణ రెడ్డి సతీమణి స్వర్ణలత, కొనతాలపల్లి శ్రీనివాసులు సతీమణి వెంకటలక్ష్మి, వెంకట సురేష్ సతీమణి అనూష కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది,కోరిన కోర్కెలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు విశేష సంఖ్యలో పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ఖయా కర్పూరం సమర్పించుకొని భక్తులు తమ కోరికలను తిర్చుకున్నారు, స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వహకులు వల్లంకొండు వెంకటరమణ, మేనేజర్ మాడపూరు వెంకటరమణతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమారి, సురేంద్ర, కుప్పం సుధాకర్, పోలయ్య పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సేవలు అమూల్యం

### ఎమ్మెల్యే ఉగ్ర




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 20)

చిన్నారులకు ప్రాథమిక విద్యను అందించడంతో పాటు తల్లులు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తూ వారికి అమూల్యమైన సలహాలు అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు అమూల్యమైనవి అని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం వెలిగండ్ల ఐసిడిఎస్ కార్యాలయంలో కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో సరైన పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తేవాలన్నారు. అంతకు ముందు వెలిగండ్ల జడ్పీ హైస్కూల్‌లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఎంపిపి రామలక్ష్మమ్మ, జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు కీలం ఇంద్రభూపాల్‌రెడ్డి, న్యాయవాది తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు గ్రంథాలయంలో పరిసరాల పరిశుభ్రత




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 20)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో 20న మూడవ శనివారం స్వర్ణాంధ్ర బి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయంలోని ర్యాక్స్, పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# చీమకుర్తిలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర డే కార్యక్రమం

# ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

### ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్




(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 20)

స్వర్ణ ఆంధ్ర బిస్వచ్ఛ ఆంధ్ర డే కార్యక్రమంలో భాగంగా చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య అధ్యక్షతన పర్యావరణ కాలుష్యం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం, తడి చెత్త పొడి చెత్తను వేరు చేస్తూ సేంద్రియ ఎరువుల తయారీకి దోహదపడాలని పట్టణ పరిధిలోని మహిళలకు అవగాహన కల్పించడం. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులుబి.ఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త గురించి ప్రజలకు అవగాహన తెలిపారు, ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి, వాటి స్థానం లో జూట్ సంచులు లేదా దుస్తులతో తయారుచేసిన సంచులను వాడాలని తెలియజేశారు. చెత్త సేకరణకార్మికులకు, జాబ్ కార్డులను అందించిన పని సమయంలో జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు. అలాగేతడి చెత్త పొడి చెత్త పదార్థాలను పరిశీలించారు. డ్వాక్రా మహిళలు స్వయంగా వారు తయారుచేసిన వస్తువులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నం ప్రసాద్, కమీషనర్ తాసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య ,క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రాంబ్రహ్మం, చీమకుర్తి పట్టణ జనసేన అధ్యక్షులు తాతినేని రాము, పల్లపు శివ ప్రసాద్, బీజేపీ అధ్యక్షులు శంకర్, గొల్లపూడి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, కోటేశ్వరరావు, గోరంట్ల అంజలి, రావిపాటి రాంబాబు, కందిమల్ల గంగారావు, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు గంగుల శివ పార్వతి, మున్సిపాలిటీ అధికారులు, కార్మికులు, మెప్మా సిబ్బంది, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.






# ఆర్టీసీ డిపోలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 20)

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కనిగిరి ఆర్టీసీలో డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ప్రజా రవాణాధికారి జి సత్యనారాయణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ టి సి నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది కూడా సంస్థ లో అంతర్భాగమేనని అన్నారు.స్వచ్ఛ డిపో సాధించడంలో అధికారులు ఉద్యోగులతో పాటు వారి కృషి కూడా ఉందని అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛ డిపోలే ధ్యేయంగా కనిగిరి డిపోకు శానిటరీ సామాగ్రిని ఆయన బహుకరించారు. ఏపీఎస్ఆర్టీసీలో నిరంతరం కృషి చేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికుల కృషిని అభినందిస్తూ వారికి బట్టలు పంపిణీ చేసి సన్మానించి గౌరవించారు.ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించుటకు అందరం సంకల్పంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడంలో ఆర్టీసీలో మార్పు రావాలని ఆర్టీసీ బస్టాండ్లు కూడా విమానాశ్రయాల వలె ఉండాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవలంబిస్తున్న స్వచ్ఛ భారత్ యజ్ఞంలో అందరం భాగస్వాములు కావాలని అన్నారు. ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులను ఆచరించే స్థాయికి బస్సులు ఉండాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగులు నిబద్ధతకు క్రమశిక్షణకు నిదర్శనమని అన్నారు. ఉత్తమ ఉద్యోగులను ప్రశంస పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్గో మాసోత్సవాలు సందర్భంగా ఇంటింటికి ఆర్టీసీ కార్గో సేవలు అందించాలని కరపత్రాన్ని ప్రారంభించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సేవలను మనమిత్ర వాట్సాప్ లో కూడా సేవలను అందిస్తుందని మనమిత్ర వాట్సాప్ ప్రచార బ్రోచర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా రవాణా శాఖ అధికారి జి సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సేవలను కొనియాడుతూ కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పర్యవేక్షణలో మున్సిపాలిటీ చైర్మన్, కమిషనర్ కనిగిరి ఆర్టీసీ డిపోను అభివృద్ధి పథంలో నడిపించుటకు తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో డిపో అధికారులు, అసోసియేషన్ నాయకులు, డ్రైవర్, కండక్టర్లు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రముఖ ఎముకలు, కీళ్ల వ్యాధుల నిపుణులు డాక్టర్ మల్లికార్జున రెడ్డి




(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 20)

పామూరు మండలం ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఒకటైన మాలకొండలో వెలిసినటువంటి శ్రీ మాలాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో రవణమ్మ మెమోరియల్ అధినేత ప్రముఖ ఎముకల, కీళ్ల వ్యాధి నిపుణులు డాక్టర్ మల్లికార్జునరెడ్డి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక బాధ్యత నిదర్శనంగా వైద్య సేవతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపు నిర్వహిస్తూ పలుకు సేవ కార్యక్రమాలకు నిదర్శనంగా ఆయన నిలిచారు. ఇటీవల అయ్యప్పస్వామి దేవస్థానం వద్ద నిర్వహించిన అంబలి పూజా కార్యక్రమానికి ఆయన వంతు రూ.50,116 అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జునరెడ్డి, పలువురు ప్రముఖులు అభినందించారు.

# పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యతివ్వాలి

### ఎమ్మెల్యే ఉగ్ర




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 20)

పరిశుభ్రతకు ప్రజలు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి స్వచ్ఛ ఆంధ్రను నిర్మించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం కంభం రోడ్డులోని అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పార్కులో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. పచ్చదనాన్ని పెంపొదించడంతో పాటు పరిశుభ్రత పాటించాలన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలోని పార్కులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్విహిస్తున్నామని, ఈ పార్కులో అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు. కనిగిరి ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. మొక్కల పెంపకాన్ని ఓ ఉద్యమంలా చేపట్టాలన్నారు. శనివారం సాయంత్రం కనిగిరి రైల్వే స్టేషన్‌ను ఆ శాఖ సిఈఓ రణధీర్‌రెడ్డి, సీఈ బద్దయ్యతో కలిసి స్టేషన్‌ను పరిశీలించారు. కనిగిరి స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న పనుల పై ఎమ్మెల్యే ఉగ్ర అధికారులతో చర్చించారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులతో మాట్లాడారు. వృద్ధులలో కంటి వెలుగులు తెప్పించేందుకే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఉగ్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి ఉమామహేశ్వరరెడ్డి, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి, సానికొమ్ము విజయభాస్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు జంషీర్, రాచమల్ల శ్రీనివాసరెడ్డి, కొండా కృష్ణారెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, ఎం చెంచిరెడ్డి, యక్కంటి మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలోని బీచ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

**తెలుగు రాష్ట్రాల నుంచి బీచ్‌లకు వచ్చే పర్యాటకలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**

**జనవరి 1 నుండి వచ్చే పర్యాటకులకు అన్ని రకాల సౌకర్యాలు**

**చీరాల ఎమ్మెల్యే యం యం కొండయ్య**



















(షణ్ముఖ వెలుగు, చీరాల, డిసెంబర్ 20)

రెండు తెలుగు రాష్ట్రాల నుంచి బాపట్ల జిల్లాలోని బీచ్ లకు పర్యాటకులు అధికంగా రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జిల్లాలో నిర్వహించే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛంద్ర కార్యక్రమంలో బాగంగా శనివారం ఉదయం బాపట్ల జిల్లా వేటపాలెం మండలం, రామాపురం గ్రామంలో నిర్వహించిన స్వర్ణద్ర- స్వచ్ఛంద్ర కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే యం యం కొండయ్యతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి బాపట్ల జిల్లాలోని బీచ్ లకు పర్యాటకులు అధికంగా రావడం జరుగుతుందని, పర్యాటకులను ఆకర్షించే విధంగా జిల్లాలోని సముద్ర తీర ప్రాంతంలో ఉన్న బీచ్లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మొన్న జరిగిన జిల్లా కలెక్టర్ సమావేశంలో కూడా ప్రత్యేకంగా చర్చించడం జరిగిందని, బీచ్‌ల అనుసంధానం చేస్తూ నేషనల్ హైవే రోడ్లును అభివృద్ధి చేయుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని తెలిపారు. జిల్లాలోని అన్ని బీచ్ లను పరిశుభ్రంగా చేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. జిల్లాలో పొట్టి సుబ్బయ్య పాలెం నుంచి నిజాంపట్నం వరకు ఉన్న బీచ్లను అభివృద్ధి చేయడంతో పాటుగా పరిశుభ్రంగా చేయుటకు ఇక పై ప్రతి శుక్రవారం, సోమవారం రోజుల్లో బీచ్ల పరిశుభ్రత పై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. మన బీచ్ లు, మన కుటుంబం, మన గ్రామాలు అనే విధంగా పరిశుభ్ర చేయడం జరుగుతుందని తెలిపారు. మన ఇంట్లో ఉన్న గుడిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన ప్రాంతం జిల్లాలో ఉన్న బీచ్లను పరిశుభ్రంగా ఉండేటట్టు చూడవలసిన బాధ్యత అధికారులు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజల పై ఉందన్నారు. ప్రతి బీచ్ల సమీపంలో ఉన్న గ్రామాల్లోని ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు మహిళలకు, పురుషులకు వేరువేరుగా సాముహిక మరుగుదొడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. బీచ్ లు ఉన్న ప్రాంతాల్లోనే ప్రతి ఇంటి వద్ద ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని డ్వామా పీడిని ఆదేశించారు. పర్యాటకులు అధిక సంఖ్యలో రావడం వల్ల మన తలసరి ఆదాయం కూడా అధికంగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో చీరాల బీచ్ అంటేనే ఒక ప్రత్యేకత ఉందని, ప్రధానంగా రామపురం బీచ్ కి వారానికి సుమారుగా 20 వేల పైన పర్యాటకులు వస్తుంటారని వారి అందరికీ అన్ని రకాల మౌలిక సౌకర్యాలను కల్పించాలన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ గారితో చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా మరుగుదొడ్లు లేని కుటుంబాలు ఉండటం వల్ల కొద్దిగా అపరిశుభ్రతంగా ఉంటుందని,మరుగుదొడ్లు లేని కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బీచ్ లో గండ్లు పడడం జరిగిందని వీటిని అన్నిటిని ఈనెల ఆఖరి కల్లా పూర్తి చేయుటకు కాంట్రాక్టర్ ల తో చర్చించడం జరిగిందని తెలిపారు. 2026 జనవరి 1 నుండి ఈ బీచ్ కు వచ్చే ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యేతో కలిసి విద్యార్థులచే పరిశుభ్రత పై ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అక్కడ వివిధ శాఖలు ఏర్పాటు చేసిన పీఎం సూర్య ఘర్, స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర, ఎమ్ ఎస్ ఎమ్ ఈ, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తో కలిసి పరిశీలించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర నిర్వహణ పై అందరి చేత ప్రతిజ్ఞ జిల్లా కలెక్టర్ చేయించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, సిపిఓ ఏ ఎస్ రాజు, డియంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, డ్వామా పి డి విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, పాఠశాలల బాల, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## మణికేశ్వరంలో ఆర్‌డీఎస్ఎస్ పథకం ద్వారా నూతన విద్యుత్ లైన్ పనులు ప్రారంభం

**నాణ్యమైన విద్యుత్ సరఫరానే ప్రభుత్వ లక్ష్యం**

**రైతులకు 9 గంటల పగటిపూట**

**ఉచిత విద్యుత్ అందించేందుకు ఫీడర్ల విభజన**



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిసెంబర్ 20)

మండలంలోని మణికేశ్వరం గ్రామంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టిన ఆర్‌డీఎస్ఎస్ పథకం ద్వారా నూతన విద్యుత్ లైన్ పనులను శనివారం స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామాల్లో విద్యుత్ నాణ్యతను పెంచి, వ్యవసాయం మరియు ఇతర రంగాలకు మెరుగైన, నిరంతరాయ విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్‌డీఎస్ఎస్ పథకంలో భాగంగా గ్రామంలోని విద్యుత్ ఫీడర్లను విభజించడం ద్వారా లోడ్ సమస్యలను అధిగమించవచ్చని, దీనివల్ల రైతులకు పగటిపూట 9 గంటల పాటు నిరంతరాయ విద్యుత్ అందుతుందని వివరించారు. అలాగే అంతరాయాలు లేని విద్యుత్ సరఫరాతో పాటు, సోలార్ విద్యుత్ వినియోగాన్ని కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, బడావలి, మేకల ఆదినారాయణ, మాథ్యూస్, బలరామిరెడ్డి, రవీంద్ర, రూబేను, అంజయ్య, చాంద్ బాషా, యమాను మరియు విద్యుత్ శాఖ లైన్ మేన్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరిని మనమే శుభ్రంగా ఉంచుకోవాలి

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**







(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 20)

మన ఊరిని మనమే శుభ్రంగా ఉంచుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మంగళకుంట గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర, రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత బాధ్యత మనదేనన్నారు. అందుకే మన వార్డు, మన ఊరిని ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇటీవల అన్నదాత సుఖీభవ పేరుతో రైతులు ఖాతాలో సంవత్సరానికి మూడు విడతలుగా 20,000 జమ చేస్తున్నామని అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు పనికి వందనం పేరుతో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి సంవత్సరానికి 13000 చొప్పున అకౌంట్లో జమ చేస్తున్నామని అన్నా క్యాంటీన్ తిరిగి తెరిచి ఐదు రూపాయలకే భోజనం పెడుతున్నామని ఈ విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకే పని చేస్తుందని త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఆర్టికల్చర్ హబ్ గా మారుస్తామని తెలియజేశారు.

ప్రత్యేక జిల్లాతో మార్కాపురం రూపురేఖలు మారబోతున్నాయని ఈ ప్రాంతంలో కర్షకులు కార్మికులు వ్యాపార వర్గాలకు భవిష్యత్తులో ఎంతో మంచి జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రకటించినటువంటి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఉపఎంపీడీవో గొట్టిపాటిరాఘవరావు ,సూపరింటెండెంట్ బుర్రి చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారిని జోష్నాదేవి, గ్రామ సెక్రెటరీ కాలంగి శ్రీనివాసులు,సంబంధితఅధికారులు అందరూ మరియు మండల టిడిపికన్వీనర్ ఉడుములచిన్నపరెడ్డి, ఒంగోలుపార్లమెంటుఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, రాష్ట్ర కమ్మ సంఘం వెల్ఫేర్ అండ్డెవలప్మెంట్ కార్పొరేషన్ప్రధానకార్యదర్శిపుచ్చ నూతలగోపినాథ్చౌదరి,రావిభాషపతి రెడ్డి, రావి అనిల్టిడిపిమండల యూత్ అధ్యక్షుడు మేకలవెంకట్, రావి కపిలరెడ్డి,గ్రామమాజీసర్పంచ్ నంబులలక్ష్మయ్య,ఈర్లవెంకటయ్య, జిసుబ్బయ్య,కేశ్రీనివాసులు, నంద్యాలపెద్దకాశయ్య,కేసత్యనారాయణ రెడ్డి, టివెంకటేశ్వరరెడ్డి,టి రామకృష్ణారెడ్డి, టిఅనిల్, బొంబాయివలీ,కేచిట్టిబాబు, ఆర్ గురవయ్య , టిశ్రీను,షేక్మహబూబ్, ఈ పెద్ద కాశయ్య, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మూలే



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 20)

జనహృదయనేత, నవరత్నాల సృష్టికర్త, ప్రజలందరికీ నేరుగా సంక్షేమ ఫలాలను అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూలే గోపాల్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భగవంతుడు వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, 2029 ఎన్నికల్లో తిరిగి విజయం సాధించి ప్రజలందరికీ సుపరిపాలన అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## లబ్ధిదారులకు మంచి సేవలందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 20)

అంగన్వాడి కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు మంచి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. అంగన్వాడి కార్యకర్తలు, ఆయాల పనితీరు బాగుండాలని కలెక్టర్ చెప్పారు. లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందేలా కృషి చేయాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలు, ఆయాల పనితీరు ఆధారంగా వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేర్చాల్సిన బాధ్యత కార్యకర్తలు, ఆయాలపై ఉందన్నారు. ఐదు అంగన్వాడి కార్యకర్తల పోస్టులు ఖాళీ కావడంతో ఆ స్థానంలో ఆయాలకు పదోన్నతి కల్పిస్తూ జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తెలిపింది. అలాగే తొమ్మిది మంది ఆయాలు, ముగ్గురు కార్యకర్తలు రాజీనామాలపై కలెక్టర్ ఆమోద ముద్ర వేశారు. అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యం త్వరగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సంక్షేమశాఖ పిడి రాధామాధవి, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, సిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలకు హాజరు కావాలి

**తల్లికి వందనం పెండింగ్ లేకుండా చూడాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 20)

వంద శాతం బాల బాలికలు పాఠశాలలకు హాజరు అయ్యేలా టీచర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టరేట్ మినీ విసి హాల్ నందు స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి బాల బాలికలు, టీచర్లు పాఠశాలలకు హాజరు, 10వ తరగతికి సంబంధించి 100 రోజుల ప్రణాళిక, మధ్యాహ్నం భోజనం, సచివాలయం, వార్డు సచివాలయాలు, సంబంధించి వివిధ అంశాల పై యంపిడిఓలు, యంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీచర్లు, బాల బాలికలు వంద శాతం పాఠశాలలకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిఈఓను ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను వారానికి రెండు రోజులు తనిఖీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. 10 వ తరగతి విద్యార్థుల కు 100 రోజుల ప్రణాళికల చేసుకొని విద్యార్థుల చదువుకు అనుగుణంగా టీచర్లు చదివించాలని తెలిపారు. రోజు వారీ లక్ష్యాలను ఆ వారంలో నే పూర్తి చేయాలని, అదే విధంగా తల్లికి వందనం పథకం ఇంకా జిల్లాలో కొందరి రాలేదని, ఏ కారణం చేత తల్లికి వందనం రాలేదని పరిశీలించి తల్లికి వందనం సంబంధించి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఎంఈఓలను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి డిఈఓ డి శ్రీనివాస్, గ్రామ వార్డు సచివాలయాల డిఎల్‌డిఓ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారికి వినతి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 20)
ఆంధ్రప్రదేశ్ 104 ఎం ఎం యు ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు అనుబంధ సంఘం ప్రకాశం జిల్లా కమిటీ రాష్ట్ర పిలుపులో భాగంగా శనివారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు కాలం సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి రవివర్మ, ఒంగోలు డివిజన్ కన్వీనర్ అడక శ్రీకాంత్, వంశి రెడ్డి, కళ్యాణి, దేవ కరుణ, కృప, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జెవియర్ స్కూల్ నందు పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 20)
జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్భంగా డిసెంబర్ 14 నుండి 20 వరకు జరిగే క్రమంలో ఒంగోలు విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కర్నూలు రోడ్డు సెయింట్ జెవియర్ స్కూల్ నందు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. ఇందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు బహుమతులు ప్రధానం చేశారు. అట్లాగే విద్యార్థినీ, విద్యార్థులతో విద్యుత్ పొదుపు పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ డిఈఈ కెవిపి రంగారావు, ఏఈఈ శివప్రసాద్, స్కూల్ అకాడమి ఇంచార్జ్ సుభాషిణి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శనివారం విద్యుత్ భవన్‌లో ప్రకాశం జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సెమి క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వేంకటేశ్వర్లు మట్లాడుతూ ప్రేమ తత్వనికి ప్రతీక జీసెస్ అని, అందరూ అందరితో ప్రేమగా ఉండాలని వీలైనంత వరకు సాయం చేయాలని కొరారు. ప్రకాశం జిల్లా విద్యుత్ ఉద్యోగులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక కట్ చేసి ఉద్యోగులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఈఈలు ఉషారాణి, పాపారావు, హైమావతి, నాగేశ్వరరావు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సుబ్బారావు, ఏపిటీఏస్ సిఐ నాయక్, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పొదిలిలో రెడీమేడ్ డ్రస్సుల షాపును ప్రారంభించిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 20)
పొదిలిలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడీమేడ్ డ్రస్సుల షాపును రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విశ్వనాధపురంలోని మూడవ లైన్



లో సూరి ఫంక్షన్ హాల్‌లో బాంబే డ్రెస్సెస్ షాపును అనిల్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. అలాగే షాపు నిర్వాహకులు బత్తుల మాలకొండయ్యను అనిల్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోళ్ళ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలి









(షణ్ముఖ వెలుగు, ఎర్రగొండపాలెం, డిసెంబర్ 20)
అంగన్వాడీలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని లబ్ధిదారులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించాలని ఎర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. దోర్నాల మండల కేంద్రంలో శనివారం ఉదయం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న అంగనవాడి టీచర్లకు ప్రభుత్వ మంజూరు చేసిన 5జి అధునాతన ఫోన్లను ఇన్చార్జి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పై సానుకూలంగా స్పందిస్తుందన్నారు. అంగన్వాడీలు కేంద్రాలను పారదర్శకంగా జవాబుదారితనంగా నడపాలని గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పోషకాహారం అందించాలన్నారు. తద్వారా అంగన్వాడీ టీచర్లకు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు దోర్నాల పట్టణం, వైపాలెంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని 20 లక్షల తోటి 18 కాలువ కల్వర్టులను శంకుస్థాపన చేశారు. అదే విధంగా ఎర్రగొండపాలెం పట్టణంలో ఆరోగ్యం బాగోలేని పేద ప్రజలకు 29 అందుకి ఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ఎర్రగొండపాలెం మండల కన్వీనర్ వెంగల్‌రెడ్డి, దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, దోర్నాల మండల అధ్యక్షులు షేక్ మాబు, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియాను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

## జిల్లాలో యూరియా పుష్కలంగా ఉంది
## రైతు సేవ కేంద్రాల్లో రైతులు యూరియా కొనుగోలు చేసుకోవాలి
## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్









(షణ్ముఖ వెలుగు, చీరాల, డిసెంబర్ 20)
రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన మేరకు యూరియా అందజేస్తుందని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చీరల పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ ఫెర్టిలైజర్ షాపును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా యూరియా కోసం వచ్చిన రైతు తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా వ్యాపారస్తులు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నార, మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రం ద్వారా ప్రభుత్వం యూరియా అందజేస్తుంది కదా, ఎన్ని ఎకరాలలో పంటలు పెట్టారు, ఉంది ఎంత యూరియా అవసరమవుతుంది, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా డబ్బులు వచ్చాయా వంటి వివరాలను రైతును అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. జిల్లాలు ఎక్కడ కూడా యూరియా కొరతలేదని యూరియా అవసరమైన ప్రతి రైతు సమీపంలోనే రైతు సేవ కేంద్రం ద్వారా కొనుగోలు చేసుకోవాలన్నారు తెలిపారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించుకొని ప్రకృతి వ్యవసాయం చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని కలెక్టర్ రైతు సూచించారు. ఎక్కడైనా అధిక రేట్లకు యూరియాను అమ్మినట్లయితే జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 7702806804కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. కలెక్టర్ వెంట చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, ఇన్‌ఛార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, తదితరులు ఉన్నారు.

# 5వ రోజు ధనుర్మాస పూజ



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 20)
దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావు ఆధ్వర్యంలో శ్రీ మాన్ కారంపూడి సాయి మోహన్ పూజలతో వైభవంగా జరిగింది. ఈ పాసుర పఠనంలో గోదాదేవి మోక్ష ప్రాప్తి కలగాలంటే ప్రజలందరూ ఈ



మాసములో వేకువజామున శ్రీ మహావిష్ణువు శ్రీ కృష్ణ భగవానుడు ని దర్శించుకొని, అర్చనము, శ్రవణము, కీర్తనము సలుపుట ముఖ్యం అని మనకు సూచించారు. ఈ కార్యక్రమం లో శేషుకుమారి, కోలగట్ల నాగ లక్ష్మీ, జవ్వాజి సంధ్యారాణి, సావిత్రి భావన, బాసు సుజాత, నేరెళ్ల జనార్దనరావు, భవనము రామకృష్ణారెడ్డి, కొప్పుల కృష్ణవేణి, గోసు కోటయ్య గారి వెంకటసుబ్బయ్య, గాధంశెట్టి సంధ్య రాణీ, మంచికంటి లక్ష్మీ, కోలగట్ల లింగమ్మ, వేమూరి పుల్లమ్మ, కోలగట్ల గంగాధరరెడ్డి, చాలా మంది భక్తులు పాల్గొన్నారు.

# దళిత మహిళ బుల్లెమ్మ హంతకుల్ని అరెస్టు చేయాలి

## దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, దర్శి, డిసెంబర్ 20)
దళిత మహిళ పులి బుల్లెమ్మను హత్య చేసిన అసలైన హంతకుల్ని అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. పొదిలి మండలం గోగినేనివారిపాలెం గ్రామంలో మాల కులానికి చెందిన పులి బుల్లెమ్మ గురువారం రాత్రి హత్యకు గురైంది. ఈ నేపథ్యంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు శనివారం గోగినేనివారిపాలెం బుల్లెమ్మ మృతి చెందిన ప్రదేశాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు. స్థానికులను, హతురాలు పులి బుల్లెమ్మ కుటుంబ సభ్యులను విచారించారు. అనంతరం పొదిలి పోలీస్ స్టేషన్కు వచ్చి బుల్లెమ్మ హంతకుల్ని వెంటనే అరెస్టు చెయ్యాలని దర్శి డీఎస్పీ లక్ష్మినారాయణ, రాజేష్ వేమన లతో మాట్లాడారు. అనంతరం నాగేంద్ర తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, పులి బుల్లెమ్మ హత్య యాదృచ్ఛికంగా జరిగిన హత్య కాదని, పథకం ప్రకారం జరిగిన హత్య అని అభిప్రాయపడ్డారు. పులి బుల్లెమ్మకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె సంతానమని, వీరిలో ఇద్దరికి వివాహం అయ్యిందని, చిన్న కుమారుడికి వివాహం చేయాల్సి ఉందని, భర్త మల్లికార్జున 4 నెలల క్రితం మరణించారని, 49 సంవత్సరాల బుల్లెమ్మ ఇంట్లో ఒంటరిగా ఉంటుందన్నారు. బుల్లెమ్మ ఇంట్లో రోజూ నిద్రించే మంచం ఉత్తర దక్షిణాల దిక్కుగా ఉంటుందని, హత్య జరిగిన రోజు, తూర్పు పడమరల దిక్కుగా ఉన్న మంచం మీద, బుల్లెమ్మ మృతదేహం ఉందన్నారు. రోజూ పడుకునే మంచం ఖాళీగా ఉందని, బుల్లెమ్మ ఒంటి మీద ముక్కు వరకూ దుప్పటి కప్పి ఉందని, మెడకు సన్న వైరో, తాడో చుట్టి బలంగా లాగటం వల్ల, ఊపిరాడక బుల్లెమ్మ మరణించినట్టుగా ఉందన్నారు. బుల్లెమ్మ హత్య కేసులో ఆధారాలను సేకరించేందుకు పోలీసులు రెండు క్లూస్ టీంలు తెచ్చారని, పోలీస్ డాగ్స్ ఊరిలో తిరిగాయన్నారు. పోలీసులు అనేక కోణాల నుంచి దర్యాప్తు చేస్తున్నా, ప్రాథమికంగా ఇద్దరిని అనుమానిస్తున్నట్టుగా తెలిసిందన్నారు. బుల్లెమ్మను హత్య చేసిన నిజమైన హంతకుల్ని అరెస్టు చేయాలని నాగేంద్ర పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. నీలం నాగేంద్ర రావు వెంట దళిత నాయకులు కాకుమాను రవి, పత్రా బంగారం, తదితరులు ఉన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి







**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 20)**

స్థానిక మండల కేంద్రమైన పొన్నలూరు గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ ఇతర రసాయన పదార్థాల కారణంగా పరిసరాలు విషపూరితంగా మారుతాయని ప్రస్తుత భవిష్యత్తు తరాల కోసం వీటిని, నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రతే లక్ష్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఇంటి నుండి వేరు చేసిన తడి చెత్తని, పొడి చెత్త ను పంచాయతీ సిబ్బంది





సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి సంపద సృష్టించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం హై స్కూలులో ముస్తాబు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని పిల్లలకి సూచించారు. బీసీ కాలనీలో 25 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను అంకమ్మ తల్లి దేవాలయం ఎదురుగా 15 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అనుముల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, మండలం మురళి, మండవ ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు ఉన్నం కొండలరావు, చెరుకూరు సొసైటీ అధ్యక్షులు వడ్డే మాల్యాద్రి, దాసరి కృష్ణారావు, డిపిఓ వెంకటేశ్వరరావు, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, తాసిల్దార్ పుల్లారావు, జిల్లా అంగన్వాడి పిడి ఎస్ సువర్ణ, సిడిపిఓ బి సుశీల దేవి, వివిధ శాఖల అధికారులు, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీస్తు మార్గం.. అనుసరణీయం








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 20)**

డిఆర్‌డిఏ వెలుగు ఆధ్వర్యంలో శనివారం ఒంగోలు అంబేద్కర్ భవనములో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, జాలి, క్షమ మార్గాలు మనందరికీ అనుసరణీయమని కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. కేకు కట్ చేసి అందరికీ కలెక్టర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ బి చిన ఓబులేసు, డిఆర్‌డిఏ పి డి నారాయణ, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఏపీ సీపీడీసీఎల్ ఎస్‌ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ అశోక్, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎల్‌డిఎం రమేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, శ్రీధర్‌రెడ్డి, కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి






**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 20)**

వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని పెద్ద యాచవరం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటిగా గ్రామంలో నూతనంగా నిర్మించే మినీ గోకులాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి వ్యవసాయ విధానాల్లో పెరటి తోటల పెంపకం పై సంబంధిత అధికారులతో ముందుగా ప్రసంగించడం ముందుగా జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాల దివాలా తీసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమల యజమానులను రాష్ట్రానికి రానివ్వకుండా మోకాలడ్డుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన జరిగిందన్నారు. అన్ని విధాల అభివృద్ధిలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం జిల్లాగా ప్రకటించడంలో వివక్షత చూపించారన్నారు. అప్పట్లో మేము ప్రతిపక్షంలోఉండి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని జిల్లాసాధన కోసం సుమారు 63 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. ఆ సమయాలలో పోలీసులతో మమ్ములను దీక్షలు చేయకుండా లాఠీలను ఉపయోగించి తమ పై అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్లో బంధించడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల్లోని ప్రజలు బాగా ఆలోచించి ఏ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడుతుంది, ఏ ప్రభుత్వం ఉపయోగ పడటం లేదని గమనించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు పరిపాల విధానాన్ని చూసి వైఎస్‌ఆర్‌సీపీ వాళ్లు జీర్ణించుకోలేక కోటి సంతకాల సేకరణ అనే నినాదంతో మెడికల్ కాలేజీల పై గ్రామ గ్రామాన తప్పెట్లతో మేళ తాళాలతో ఊరేగుతున్నారన్నారు. అలాంటి వారికి మీరే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కూటం ప్రభుత్వం పై మీ ఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉన్నట్లయితే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతు సోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటం మూలాన భూమితో పాటు, మన ఆరోగ్యాలు కూడా చెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడిన ఎరువులను ఉపయోగిస్తున్నారో వాటిని వాడి ఆదాయంతో పాటు మన ఆరోగ్యాలు కాపాడుకోవాలి అన్నారు. సీజనల్‌గా పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సంబంధిత అధికారులను రైతులు పండించే పంటల పై వారి సలహాల ప్రకారం ఎరువులను ఉపయోగించి లాభసాటిగా మారాలన్నారు. రైతు డీలా పడినట్లు అయితే దేశమే అన్ని విధాల నష్టపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందిస్తారన్నారు. ప్రతి రైతు డిమాండ్‌తో కూడిన పంటలను సాగుచేసుకోవాలన్నారు. వ్యవసాయ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అగ్రిటెక్లాంటి పరిస్థితి కల్పించిందన్నారు. రైతులు బాగుపడాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి విధానాలను అలవర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయలతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ పరిశ్రమలను 175 నియోజకవర్గాలలో ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటను సంబంధిత అధికారులతో నమోదు చేయించుకుని కరువుకాటకాలు సంభవించినప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి ఫసల్ బీమా లాంటి పథకాల ద్వారా రైతులు ఆర్థికంగా నిలుదొక్కుకుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ హిట్ అయింది అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటికి వెళ్లి ఏ ప్రభుత్వం మంచిదో మీరే బేరీజు చేసుకోవాలన్నారు. ప్రజా తీర్పుకు మించిన తీర్పు మరొకటి లేదన్నారు. అనంతరం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన మార్కాపురం జిల్లాగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి గ్రామ మహిళలు, టిడిపి నాయకులు ఘనంగా క్షీరాభిషేకం చేశారు.

# జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు

## రాష్ట్ర ఎస్సీ సెల్ కటికల



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 20)**

జనహృదయనేత, నవరత్నాల సృష్టికర్త ప్రజలందరికీ నేరుగా సంక్షేమ ఫలాలను అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భగవంతుడు వారికి నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# విశ్వవిద్యాలయాల్లో ఎన్నికలు నిర్వహించాలి

## ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల్లో ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రావణ్ బిరాజ్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 20)**

విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి ఎన్నికలు నిర్వహించాలని ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రావణ్ బిరాజ్ అన్నారు. ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా ఒంగోలు అద్దంకి బస్టాండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభలో జాతీయ ఏబీవీపీ కార్యదర్శి శ్రావణ్ బిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విశ్వవిద్యాలయాలలో విద్యార్థి ఎన్నికలు నిర్వహించడం ద్వారా సమాజానికి సమర్థ నాయకత్వం దొరుకుతుందని, అలాగే పోలీసులను మావోయిస్టు పార్టీ చంపేస్తున్నారని వాటిని బిజెపి పార్టీ వ్యతిరేకిస్తుందని వారు తెలియజేయడం జరిగింది. భారత్ చోడో యాత్రలో ఓటు చోరీ, చోరీ అంటూ తిరుగుతూ అ ప్రజలను మభ్యపెడుతున్నటువంటి రాహుల్ గాంధీ వాల్ల తాత ఏ రకంగా అధికారంలోకి వచ్చారని వారిని ప్రశ్నించారు. అంతే కాకుండా దేశం సంబంధం లేకుండా అందరూ 150 సంవత్సరాల యొక్క వందేమాతరం కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ సభలో రాష్ట్ర ఏబీవీపీ కార్యదర్శి యాగంటి గోపి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్, మల్లికార్జున్ అదే విధంగా జాతీయ కార్యవర్గ సభ్యులు వేదశ్రీ, ఏబీవీపీ నాయకులు సత్యసాయి మహేష్, జిల్లా కన్వీనర్ గురునాథ్, మీడియా ఇంచార్జ్ రావులపల్లి నాగేంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన హృదయ నేత

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 20)**

మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం జరుగును. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు, ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం అనంతరం ప్రభుత్వ వైద్యశాల నందు బ్లడ్ డొనేషన్ క్యాంపు కార్యక్రమం కలదన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారు. కావున యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బూత్ కన్వీనర్లు, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వార్డు మెంబర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షులు, సోషల్ మీడియా అధ్యక్షులు, సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొని విజయవంతం చేయాలని కార్యాలయ ప్రతినిధి కోరారు.